TELANGANA STATE COMMISSION
FOR BACKWARD CLASSES
# 6-2-915, 4th Floor, Rear Block,
Hyderabad Metro Water Works,
Khairatabad, Hyderabad - 500 004.

Phones : 040-2339 5675 / 76 / 79
Mobile : 8331966987
E-mail : tsc-bcs@telangana.gov.in
tscbcs2014@gmail.com
bsramulu@gmail.com

**B.S. RAMULU**
**CHAIRMAN**

పత్రికాప్రకటన: **తేది: 26-09-2018**

# బీసీల సమగ్ర సమాచారంతో ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

*బీసి కమిషన్ చైర్మెన్, సభ్యులు రచించిన వ్యాసాలతో కూడిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ*

తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు పరిణామక్రమం, బీసీ కులాలు- రిజర్వేషన్ అమలు చరిత్ర, న్యాయ సంబంధిత అంశాలు, బీసీ కమిషన్ల కొలమానాలు-అవగాహన, సంచార కులాలు - జాతులు మొదలగు పలు అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేసి రచించిన వ్యాసాల ప్రత్యేక సంచికను తెలంగాణ ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ ఆవిష్కరించారు.

బుధవారం నాడు తెలంగాణ బీసి కమిషన్ కార్యాలయంలో ఈ పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఈ ప్రత్యేక సంచికను దక్కన్‌లాండ్ సామాజిక, రాజకీయ మాస పత్రిక వెలువరించింది. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ చైర్మన్ బి.ఎస్ రాములు, సభ్యులు డా॥వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, డా॥ఆంజనేయగౌడ్, జూలూరు గౌరీశంకర్ లతో పాటుగా దక్కన్‌లాండ్ మాసపత్రిక ఎడిటర్ ఎమ్.వేదకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కమిషన్ కాన్ఫరెన్స్‌హాల్‌లో జరిగిన **"బీసీప్రత్యేకసంచిక"** ఆవిష్కరణ సభలో అల్లం నారాయణ ప్రసంగిస్తూ బీసీలకు సంబంధించిన అన్ని అంశాలను సమగ్ర అధ్యయనంతో, తులనాత్మకంగా, నిర్దిష్టమైన సమాచారంతో, నిర్మాణత్మకమైన సూచనలతో వ్యాసాలను రాయడమే కాకుండా, ఒక చోట కూర్పు చేసి, పుస్తకంగా తీసుకురావటం సముచితంగా ఉందన్నారు. ఈ పుస్తకం బీసీలకు ఒక సమగ్ర దర్శినిగా ఉపయోగపడుతుందన్నారు. బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు ఒక్కొక్క అంశాన్ని ఎంచుకొని నిశితమైన అధ్యయనంతో వ్యాసాలు రచించడం, కేవలం వారు బీసీల కోసం దశాబ్దాలుగా కృషి చేసిన అనుభవం వల్లనే సాధ్యమైందన్నారు. దేశంలోని ఏ కమిషన్‌లు కూడా ఇంత తక్కువ సమయంలో ఇలాంటి కృషి చేసిన దాఖాలలు లేవని బీసీ కమిషన్‌ను అల్లం నారాయణ అభినందించారు. ఇలాంటి కృషి నిరంతరం కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు.

R. Gopalkishn
ఆర్. గోపాలకృష్ణ
P.A to Chairman
cell: 8247770900